# బయ్యారంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**బయ్యారం, వుదయం**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టిన రోజు వేడు కలు బయ్యారం మండల కేంద్రంలో బస్ స్టాండ్ సెంటర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న(ఆర్ వీ)కల్పనా సునీల్ నాయక్, గంట రాము, బానోత్ మురళి కృష్ణ, గంగుల సత్యనారాయణ, నీలారపు సంపత్, జర్పుల శ్రీను, కీర్తి ఉదయ్, అంగోత్ శ్రీకాంత్, ఏనుగుల ఐలయ్య, కేస సందీప్, చందు సందీప్, యాకయ్య తదితరులు కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు కేకు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని,రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రామాలయంలో కేసిఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ ను సన్మానించిన సీనియర్ జర్నలిస్టులు

**కామారెడ్డి, వుదయం:**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కాసర్ల గోదావరి స్వామి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా కాసర్ల గోదావరి స్వామి మాట్లాడుతూ, కేవలం కామారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని పార్టీలు వేరైనా కామారెడ్డి అభివృద్ధి కొరకే తమ పార్టీ పని చేస్తుందని ఆయన అన్నారు. తమను మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లకు, పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మొసర్ల శ్రీనివాస్ రెడ్డి, మొగుళ్ళ దశగౌడ్, నక్క సిద్ధిరాములు, దేవసేన, పెద్దోల్ల రజనీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు అందజేత



**జన్నారం, వుదయం**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ యూత్ నాయకులు కొట్టే హరికృష్ణ ఘనంగా నిర్వహించారు. జన్నారం మండలం లోని టీజీ పల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజున ఆయన పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆట డాన్స్ ప్రోగ్రాం కి ఎంపిక

**ఖానాపూర్, వుదయం**



ఖానాపూర్ నియోజక వర్గం, జన్నారం మండలంకు చెందిన చిన్నారులు ఆట డాన్స్ ప్రోగ్రాం కి ఎంపిక య్యార ని హైదరాబాద్ లోని సిరి డ్యాన్స్ స్టూడియో యజమాని చిటిమల్ల రాజేష్ కుమార్ తెలిపారు. జన్నారంకు చెందిన ఆయన హైదరాబాదులో స్టూడియో నిర్వహిస్తూ ఎంతో మంది విద్యార్థులకు డాన్స్ ను నేర్పుతున్నాడు. కాగా తమ స్టూడియోలో జన్నారం కు చెందిన విద్యార్థులు రుచిత,సంహిత, సత్య శ్రీ లు జీ తెలుగులో ప్రసారమయ్యే ఆట డ్యాన్స్ షోలో ఫేమస్ డాన్స్ మాస్టర్ శశి మాస్టర్ ఆధ్వర్యంలో డాన్స్ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. డాన్స్ నేర్చుకోవాలనుకునే ఉత్సాహవంతమైన విద్యార్థులు 9652323263 నెంబర్ ద్వారా తనను సంప్రదించాలని కోరారు.

# స్ట్రెస్ మేనేజ్మెంట్ కు గురి కావద్దు

**జన్నారం, వుదయం**



విద్యార్థులు స్ట్రెస్ మేనేజ్మెంట్ కు గురి కావద్దని జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ అన్నారు. మంగళవారం రోజున ఆమె జన్నారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ( స్ట్రెస్ మేనేజ్మెంట్ )మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షలకు వెళ్లే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని సరైన నిద్ర మంచి ఆహారం ,యోగ, మెడిటేషన్ మానసిక ఒత్తిడి నివారించవచ్చని పేర్కొన్నారు. అనంతరం గిరిజనఆశ్రమ పాఠశాల స్టోర్ రూమ్ మరియు భోజనశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామన్న, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజం, హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ, ఏఎల్హెచ్వీ పల్లవి, హెల్త్ అసిస్టెంట్ లు కొల్లూరి కమలాకర్, ఎండి రషీద్ ఖాన్, సుభక్త, గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్కడపల్లి శివాలయంలో పీఠాధిపతి మాన్ తప్ప పుణ్య తిథి

**నిజం సాగర్, వుదయం**



గుర్రపు వెంకటేశం తక్కడపల్లి గేటు సమీపంలో గల శివాలయంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఖడ్గం మదర్పతి మల్లికార్జున అప్ప మరియు కౌలాస్ మటపత్తి హోనిగం మఠాధిపతి శంకరప్ప మాంతప్ప దత్తాత్పుత్రుడు పండిత్ స్వామి శివలింగప్ప పార్వతి మరియు వినాయకు రేణుక తక్కడపల్లి సర్పంచ్ మైత్రి వినోద్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మరియు రుద్రూర్ మండల్ అందం ఆర్ భక్తులు పున్న శ్రీనివాస్ తులసి గంగాధర్ పోశెట్టి తులసమ్మ సాయమ్మ వీరమని అనురాధ ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇందులో మాగి గ్రామానికి చెందిన ముద్రాజ్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ మామిళ్ళ పాల్గొన్నారు

# ఆదిలాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

## మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష విజయోత్సవ ర్యాలీ

**ఆదిలాబాద్, వుదయం:**



సెక్యులర్ పార్టీల మద్దతుతో మున్సిపల్ పీఠం గెలుచుకున్నామని మతోన్మాద పార్టీకి షాకిచ్చామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ బండారి అనూష విజయోత్సవ ర్యాలీలో కీలక నేతలందరితో కలిసి వారు పాల్గొన్నారు. అటు తనకు పదవి కట్టబెట్టిన బీఆర్ఎస్, ఎంఐఎం, స్వతంత్ర కౌన్సిల్ సభ్యులకు, ప్రజలకు కీలక పాత్ర పోషించిన నేతలకు అనూష కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం డీసీసీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ల గుండా కొనసాగింది. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల జై కాంగ్రెస్ నినాదాలతో ర్యాలీ ఆసాంతం దద్దరిల్లింది. ర్యాలీ పొడువునా వాహనం పై నుండి మున్సిపల్ చైర్ పర్సన్ అనూష ప్రజలకు అభివాదం చేసారు. కాంగ్రెస్ శ్రేణులు కంది శ్రీనివాస రెడ్డిని అభిమానంతో తమ భుజానికెత్తుకుని నృత్యాలు చేసారు. ఆయన సైతం కండువా ఊపుతూ ఉత్సాహపరిచారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళ గుండా శ్రేణులు కాంగ్రెస్ జెండాలు ఊపుతూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**జన్నారం, వుదయం**

జన్నారంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున ఉదయం జన్నారం పట్టణంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ ల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంచి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ, తెలంగాణ నినాదాలతో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నకిరేకల్, వుదయం:**



నకిరేకల్ లో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిని నరేందర్ రెడ్డి, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నాయకులు వంటేపాక సుందర్,చౌగొని శంకర్, యాతకుల సోమయ్య, చెరుకు వేంకటాద్రి, చింతమళ్ల శ్రీనివాస్, కందల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంపత్ అలకుంట్ల యాదగిరి, తడిసిన, సైదిరెడ్డి లింగారెడ్డి, సకుంట్ల సైదులు, సోషల్ మీడియా మండలం సతీష్,వార్డు మెంబర్స్ మాచర్ల శంకర్, ఎల్మకంటిజానయ్య బాదిని యాదయ్య, బాదిని సోమయ్య ఎస్.కె కాసిం, కోటగిరి సతయ్య, పగడాల శ్రీనివాస్ రెడ్డి, సంద్ర సైదులు, కోరివి ఆంజనేయులు, చింతమళ్ళ సుధర్శన్, పాల్గొన్నారు.

# చరిత్ర పుటల్లో...చెర్వుఅన్నారం గుట్ట



**నకిరేకల్, వుదయం:**

చరిత్ర అంటే కేవలం పుస్తకాల పుటల్లో బందీ అయిన గతకథ కాదు... మన మూలాలను మౌనంగా మోస్తూ నిలిచే సజీవ సాక్ష్యం. కాలం చెక్కిన అడుగుజాడలు రాతిలో పదిలమైతే, అది తరతరాల కథనంగా మారుతుంది. నాగరికతకు పురిటిగడ్డగా నిలిచిన నల్గొండ నేలపై, చెర్వు అన్నారం గుట్ట అలాంటి అపురూప చారిత్రక భాండాగారం. ఆది మానవుని జీవన ఆనవాళ్ల నుంచి మధ్యయుగ శైవ శిల్ప సంపద దాకా వేల ఏళ్ల పరిణామ క్రమాన్ని తన గుండెల్లో దాచుకున్న ఈ గుట్ట, తెలంగాణ గతాన్ని ప్రతిబింబించే అద్దంగా నిలుస్తోంది.నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం చెర్వు అన్నారం గుట్ట చరిత్ర సంపదకు నిలయంగా అవతరించింది. చరిత్రపూర్వ యుగం నుంచి మధ్యయుగాల దాకా విస్తరించిన ఆనవాళ్లు ఒకే ప్రదేశంలో దర్శనమివ్వడం విశేషం. కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు, జర్నలిస్టు గడగోజు రవీంద్రాచారి క్షేత్రపరిశీలనలో ఈ అరుదైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక యువకుల సహకారంతో గుట్టపై సమగ్ర పరిశీలన నిర్వహించారు. గుట్టపై కొత్తరాతియుగానికి చెందిన నూరుడు గుంటలు కనిపించాయి. పురామానవులు రాతి పనిముట్లు పదును పెట్టిన ఆనవాళ్లుగా వీటిని భావిస్తున్నారు. రెండు ప్రాంతాల్లో పాదాల అచ్చుల ఆకారంలో గుంటలు, వేరే చోట దంపుడు గుంటలు గుర్తించారు. సహజసిద్ధంగా ఏర్పడిన లోతైన కుండాకార గుంతలూ ఉన్నాయి.రెండు చోట్ల ఆదిమానవుని డోల్మన్ సమాధుల ఆనవాళ్లు గుర్తించబడ్డాయి. ఇవి ప్రాచీన సమాధి సంస్కృతికి నిదర్శనంగా భావిస్తున్నారు. ఒక రాతిబండపై మూడు రంధ్రాలు గమనించబడ్డాయి. అవి రాతి తవ్వకాల కోసం చేసిన క్వారీ రంధ్రాలై ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. రాతిగుహలో లోతుగా చెక్కిన కత్తి ఆకారం, పక్కన సొరికెలు కనిపించాయి. గుహలో రాతి అరుగులు ఉండటం అక్కడ నివాసం ఉన్నట్లు సూచిస్తోంది. గుహలోనే ఉన్న 'తట్టి తాంబాళం' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాతి గుండును తడితే గంభీర ధ్వని వినిపిస్తోంది. సాధారణంగా బయట కనిపించే రింగింగ్ రాక్ గుహలో ఉండటం విశేషంగా భావిస్తున్నారు.గుట్టపై రాతిగుండ్ల గుహలో కళ్యాణి చాళుక్యుల శైలిలో భైరవుడు, ద్వారపాలక పరిచారిక, శిల్ప శిరస్సు లభించాయి. ఇవి 10వ–11వ శతాబ్దాలకు చెందినవిగా భావిస్తున్నారు. రాతి మంటపంలో చతురస్రాకార పానవట్టంపై అడుగున్నర ఎత్తైన నల్లరాయి శివలింగం ప్రతిష్ఠితమై ఉంది. ముందుభాగంలో చాళుక్య శైలిలో చెక్కిన నంది విగ్రహం ఆకట్టుకుంటోంది. మరో చతురస్రాకార పానవట్టం కూడా లభించింది. పరుపుబండపై చెక్కిన చతురస్రాకార పానవట్టంలో చిన్న లింగం ఉంది. శైవ సాధువుల ఆరాధనకు ఉపయోగించినదిగా భావిస్తున్నారు. గుట్టపై సేకరించిన ఇటుకల్లో కొన్ని శాతవాహన కాలానికి చెందినవిగా గుర్తించారు.ఈ పరిశీలనలో చిత్తలూరి శివ, గద్దపాటి సుధాకర్, స్టాలిన్, గంట మల్లేష్, కుమారస్వామి, దెండె సురేష్, కక్కిరేణి శేఖర్, పొన్న సురేష్, తేలు మల్లేష్ తదితరులు సహకరించారు. చరిత్రపూర్వ జీవన విధానాలు, సమాధి సంప్రదాయం, శైవ ఆరాధన, మధ్యయుగ శిల్ప సంపదను ఒకేచోట చూపిస్తున్న చెర్వు అన్నారం గుట్టను రక్షిత స్మారకంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. పురావస్తు శాఖ సమగ్ర సర్వే చేపట్టి సంరక్షణ చర్యలు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. చరిత్రను కాపాడటం అంటే మన మూలాలను కాపాడటం.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, వుదయం**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను పువ్వాడ అజయ్ కుమార్ గారి నాయకత్వంలో ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. అజయ్ కుమార్ గారి ఆదేశాల ప్రకారం ఖమ్మంలోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కెసిఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.
ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి హాజరై కేసీఆర్ జన్మదిన కేకును కట్ చేసి ఆశ్రమంలోని వృద్ధులకు, పార్టీ కార్యకర్తలకు పంచారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిపోసి, కోట్లాది మంది ఆకాంక్షలకు స్వరూపం కల్పించిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు నడిపి, తెలంగాణను సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. స్వరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. సాగునీటి రంగంలో కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన దూరదృష్టి గల నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ ప్రసాద్ రావు పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవి కిరణ్, ఆరో డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ మాగబుల్, బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్ నాయక్, రఘునాధపాలెం మండల అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్, రఘునాధపాలెం మండల నాయకులు పిన్ని కోటేశ్వర రావు, మెంటం రామారావు, నగర యువజన విభాగం త్రీ టౌన్ అధ్యక్షులు మాటేటి కిరణ్, నగర ప్రచార కార్యదర్శి సకిన, మహిళా విభాగం నాయకురాలు కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల పథకాల అమలులో ఖమ్మం జిల్లాను అగ్రస్థానంలో నిలపండి

## జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్య జైని

**ఖమ్మం, వుదయం**




ఈరోజు ఖమ్మం జిల్లాలోని 28 PM శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రిన్సిపల్స్ తో ఒక సమీక్షా సమావేశం ఖమ్మం నూతన కలెక్టరేట్ భవనంలోని ప్రజ్ఞ సమావేశం మందిరంలో జరిగింది. దీనికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్యజైని మాట్లాడుతూ పి.ఎం శ్రీ పాఠశాలల పని విధానము, పీఎం శ్రీ పథకాల అమలులో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేక స్థానము ఉందని, దీనిని నిలుపుకుంటూ ఖమ్మం జిల్లాలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరారు.ఈ పీఎం శ్రీ పాఠశాలలకు వివిధ పథకాల కింద వచ్చిన నిధులను సద్వినియోగపరుచుకుంటూ విద్యార్థినీ విద్యార్థులను మరింత ప్రతిభావంతంగా తీర్చిదిద్దాలని కోరారు. అదేవిధంగా ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వ్యక్తిగతంగా వారి వారి పాఠశాలలో పీఎం శ్రీ పథకాలఅమలు గురించి మరియు వాటిలో విద్యార్థుల భాగస్వామ్యం గురించి వివరంగా విశ్లేషణాత్మకంగా వివరించారు.DEO గారు మాట్లాడుతూ NEP-2020 లక్ష్యాలకు అనుగుణంగావిద్యార్థుల సమగ్ర మూర్తిమత్వాన్ని పెంచే విధంగావిద్యార్థులను ఉత్తమ పౌరుడుగా తీర్చిదిద్దేందుకులీడర్షిప్ మరియు ఇంక్లూజిటివిటి ని పెంచేందుకు 21వ శతాబ్దం సామర్థ్యాలను విద్యార్థులు అందిపుచ్చుకునే విధంగా సమాజానికి విద్యార్థులు తమ వంతు కాంట్రిబ్యూషన్ అందించే విధంగా మరియు భిన్నమైన మరియు వినూత్నమైన బోధన అభ్యసన ప్రక్రియలు అందిస్తూ ఈ పీఎంశ్రీ పథకాలను విద్యార్థులలోకి తీసుకెళ్లాలని కోరారు ఈ సమావేశంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మరియు నాగేశ్వరరావు, మల్లికార్జున్, పి ఎం శ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ ప్రధానోపాధ్యాయులు, వీరస్వామి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సునీత, శాంతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు

## సమస్యల పరిష్కారంలో మున్సిపల్ పాలకవర్గం ముందుండాలి

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరవేయండి

**ఖమ్మం, వుదయం**



రాష్ట్ర రాజకీయాల్లో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అడ్డా అనే నానుడిని మరోసారి నిరూపించి మున్సిపల్ ఎన్నికల్లో భారీ విజయం అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని అలాగే నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు వార్డు కౌన్సిలర్లకు అభినందనలు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు లు అన్నారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి సమస్యను తెలుసు కోవాలి సమస్యలకు పరిష్కారంలో ముందుండాలన్నారు. రాజకీయాల కతీతంగా ప్రతీ ఒక్కరి సమస్య విని... వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయం నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితం అని అన్నారు. ఈ విజయం ఏ ఒక్కరిదీ కాదు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తది అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రజల నమ్మకాన్ని వొమ్ము చేయకుండా పని చేయాలని సూచించారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదు. ఇది అందరి సమష్టి విజయం అని అన్నారు. నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మనం గెలిచింది ఈ ప్రాంతాన్ని బాగు చేయడం కోసం, కాలనీలను అభివృద్ధి చేసి ప్రజల ఆశీర్వాదం పొందడం కోసం అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరవేయాల్సిన అదేవిధంగా మున్ముందు జరగబోయే ఎం పీ టి సి, జెడ్ పి టి సి నాయకులు, బ్లాక్,మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామ ముఖ్య నాయకులు సన్నద్ధం కావాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరుస్తూ అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని పత్రికా ముఖంగా కోరనైనది.ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

# మధిర సేవాసమితి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం



**మధిర, వుదయం**

మధిర పట్టణంలో సేవా భావంతో ముందుకు సాగుతున్న మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్గా ఎన్నికైన సామినేని సుజాత,మున్సిపల్ కౌన్సిలర్గా గెలుపొందిన నకిరికంటి రాజేశ్వరి గార్లకు మధిర సేవాసమితి కమిటీ సభ్యులు శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ సామాన్య ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచిన ఈ విజయాలు మధిర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందిన ఇద్దరు మహిళా నాయకులు ప్రజా సేవలో మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ,మధిర పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన లక్ష్యమని పేర్కొన్నారు. కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తామని ఉన్నారు. ప్రజాప్రతినిధుల సన్మానం సందర్భంగా సేవాసమితి సభ్యులు, పట్టణ ప్రముఖులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు. మధిరలో మహిళా నాయకత్వానికి ఇది కొత్త ఊపిరి నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మువ్వా రామకృష్ణ, లింగంపల్లి అప్పారావు, గాలి ప్రసాద్, చెడే రామకృష్ణారావు, వందనపు శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, చల్లా సుధాకర్, ఏలూరు దుర్గాప్రసాద్, యర్ర లక్ష్మణరావు, వేముల నవీన్ కుమార్, చల్లా సత్యనారాయణ, పిల్లి నరసింహారావు, వనపర్తి గురునాథం, వనపర్తి కళావతి, చదవాలి కృష్ణమూర్తి (రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయ్) తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఆంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**గద్వాల, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ సి.యం.సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు విజన్ ఆంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని, ప్రజల సమస్యలను, ఆశయాలను, అవసరాలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది.గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గళాన్ని పత్రిక బలంగా వినిపిస్తుంది. ఇదే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, వాటి వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించడం ద్వారా అపోహలను తొలగిస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా పత్రిక వ్యవహరించుతూ, ప్రజలు–ప్రభుత్వం మధ్య నమ్మకాన్ని పెంపొందిస్తుంది. అదే సమయంలో ప్రజలను చైతన్యవంతులుగా మార్చి, తమ హక్కులు, బాధ్యతల పట్ల అవగాహన కల్పిస్తుంది. అందువల్ల పత్రిక కేవలం వార్తలు అందించే సాధనం మాత్రమే కాకుండా, ప్రజల స్వరం ప్రభుత్వానికి చేరవేసే వారధిగా, ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేసే దూతగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ ఆంధ్ర స్టాఫ్ రిపోర్టర్ టి.వీరన్న, జర్నలిస్టులు బి.కె. సురేష్, భాస్కర్, మహేంద్ర, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కోదాడ, వుదయం**

బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలను కోదాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ తెలంగాణ సాధనకు చేసిన కృషిని కొనియాడుతూ, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందనే ధీమా వ్యక్తం చేశారు.

# తరావి నమాజ్ కోసం ఆహ్వానం



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి):** రంజాన్ నెల మొదటి పది రోజులలో జరగబోయే తరావి (ప్రత్యేక) నమాజ్ షబీనా రాత్రి 8:30 లకు మౌలానా హఫీజ్ ఖారీ మహమ్మద్ ఖాలిద్ అన్వార్ ప్రతిరోజు ఖురాన్ లోని మూడు పారాలు చదివి వినిపిస్తారని మంగళ వారం తెలిపారు. తరావి నమాజ్ అనంతరం (జికర్) ప్రత్యేక దువా ఉంటుందన్నారు. కావున పట్టణ ముస్లిం సోదరీ సోదరమణులకు ఖాన్ కాహె మొహమ్మది అజ్మేరి నుస్రతి పట్టణం లోని గోదావరి రోడ్ న్యూ ప్లాట్స్ చది వించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు నమాజ్ కోసం ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని హఫీజ్ అబ్దుల్ సమద్ చిష్తీ తెలిపారు.



నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ బండారు అనూష సతీష్ గారిని మున్సిపల్ ఎంప్లాయిస్ &వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్శనాల నాగేష్ జిల్లా కార్యదర్శి అగ్గిమల్ల స్వామి మల్లేష్ వాటర్ సెక్షన్ అధ్యక్ష కార్యదర్శులు పెట్టన్నా చిన్నయ్య డ్రైవర్ విభాగం అధ్యక్ష మెరుగు జనార్ధన్ సంతోష్ కుమార్ పలువురు నాయకులు కార్మికులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు శాలువాతో పూలబు ఒకే తో చైర్పర్సన్ ని సన్మానించడం జరిగింది

# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కోరుట్ల ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని ఆయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని నాయకులు పేర్కొన్నారు అలాగే కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

10వ తరగతి ఇంటర్నల్ మార్కులు

# వెరిఫికేషన్ ప్రక్రియ...



**కోరుట్ల ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ అయిలాపుర్ రోడ్డు లో గల కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 10వ తరగతి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ ప్రక్రియ వి గంగాధర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ టి సుధీర్ ఇంగ్లీష్ (స్కూల్ అసిస్టెంట్) కే ప్రణోయ్ కుమార్ ఫిజిక్స్ (స్కూల్ అసిస్టెంట్) ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో 10వ తరగతి పిల్లలకు సంబంధించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పేర్ నోట్స్ అన్ని వెరిఫికేషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ బారీ ప్రిన్సిపల్ సెలెన్ బారీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వి గంగాధర్ టి సుధీర్ కుమార్ ఇంగ్లీష్ (స్కూల్ అసిస్టెంట్) కే ప్రణోయ్ కుమార్ ఫిజిక్స్ (స్కూల్ అసిస్టెంట్) లు పాల్గొన్నారు

# కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మెట్ పల్లి ఫిబ్రవరి 17 (వుదయం విలేఖరి)**

మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని ఆయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని నాయకులు పేర్కొన్నారు అలాగే కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డోర్నకల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా కొండేటి రాజకుమారి

**డోర్నకల్ ,ఫిబ్రవరి 17 (వుదయం విలేఖరి)**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీలో చైర్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొండేటి రాజకుమారి, వైస్ చైర్మన్ గా మాదా లావణ్య ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాలను మంగళవారం అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ప్రకటించారు. మొత్తం 15 వార్డులకు గాను, కాంగ్రెస్ 11 వార్డుల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ 4 వార్డుల్లో గెలుపొందింది. ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ నిన్న హాజరు కాకపోవడంతో నేడు చైర్ పర్సన్ ఎన్నిక పక్రియ జరిగింది.

# జగిత్యాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా

- కాంగ్రెస్ అధిష్టానం మీరకే చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ ఎన్నిక..
- చైర్పర్సన్ గా సమీండ్ల శ్రీవాణి వైస్ చైర్ పర్సన్ గా జీనత్ పర్వీన్

**జగిత్యాల ఫిబ్రవరి 16 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరుకూరి దామోదర్ రావు 16 వ వార్డు కౌన్సిలర్ దుమ్మాల రాజకుమార్ లతో కలిసి అధిష్టానం ఇచ్చిన బి ఫామ్ 23 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లకు విప్ జారీ చేశారు ప్రత్యేక బస్సులో ఎక్స్ అఫీషియల్ సభ్యులు జగిత్యాల నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కౌన్సిలర్లతో కలిసి సమావేశానికి హాజరయ్యారు హాజరైన 50 మంది కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల ప్రత్యేక అధికారి మదన్మోహన్ ప్రమాణ స్వీకారంలో ఒకరు ఇంగ్లీషులో ముగ్గురు ఉర్దూలో మరో ముగ్గురు చదువు రాకపోవడంతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు చైర్పర్సన్ ఎన్నిక కోసం కాంగ్రెస్ నుండి 43వ వార్డు కౌన్సిలర్ సమయంలో శ్రీ వాణిని 18 వ వార్డు కౌన్సిలర్ కూతురు శేఖర్ ప్రతిపాదించగా 27వ వార్డు కౌన్సిలర్ జుంబర్తి గంగా లక్ష్మి బలపరిచారు బిజెపి పార్టీ నుండి చైర్పర్సన్ గా 48వ వార్డు కౌన్సిలర్ కొండ అరుణ ను 45వ వార్డు కౌన్సిలర్ గట్టేపల్లి మానస ఫస్ట్ ప్రతిపాదించగా ఐదో వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రీనివాస్ బలపరిచారు అయితే శ్రీవారికి మద్దతుగా 39 మంది కౌన్సిలర్లు ఓటు వేయగా చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు బిజెపి బలపరిచిన అభ్యర్థికి బిజెపికి చెందిన అరుణతో పాటు ఐదుగురు మాత్రమే ఓటు వేశారు ఏఐఎంఐఎం కు చెందిన ఇద్దరు బిజెపి రెబల్స్ ముగ్గురు ఇండిపెండెన్స్ 14 మంది కాంగ్రెస్కు ఓటు వేయగా బీఆర్ఎస్ కు చెందిన నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకరు ఎవరికీ ఓటు వేయలేదు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకరు బోర్డు లేకపోవడం

చర్చనీయాంశంగా మారింది వైస్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ నుండి 35వ వార్డు కౌన్సిలర్ జీనత్ పర్వీన్ ను 20వ వార్డు కౌన్సిలర్ కూతురు రాజశేఖర్ ప్రతిపాదించగా 17వ వార్డు కౌన్సిలర్ ఖాజా కమాలోద్దీన్ బలపరిచారు పోటీలో ఎవరు లేకపోవడంతో వైస్ చైర్ పర్సన్ గా పర్వీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి మదన్మోహన్ తెలిపారు

# భక్తి సేవా సమర్పణకు ప్రతీకగా అన్నపూర్ణ అమావాస్య

అన్నప్రసాద వితరణ సేవ...

**కోరుట్ల ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**



సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ మాదాపూర్ కాలనీ వద్ద గల శ్రీ హనుమాన్ దేవాలయం ముందర నిర్వహించిన అన్నప్రసాద వితరణ సేవ కార్యక్రమం మంగళవారం భక్తుల ఆశీస్సులతో దాతల సహకారంతో అత్యంత విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా సుమారు 800 మందికి పైగా భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు అన్నదానం యొక్క మహత్తును చాటేలా ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ హనుమాన్ దేవాలయంలో అర్చక దంపతులు శ్రీ దివాకర్ శర్మ పూర్ణిమ దంపంతులు వైదిక నిర్వహణలో గోపూజ అన్నపూర్ణ మాత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం అన్నపూర్ణ మాత ఆశీస్సులతో అన్నప్రసాద వితరణ జరిగింది ఎవరూ ఆకలితో ఉండకూడదు అనే సేవా సంకల్పంతో అమావాస్య రోజున పితృ దేవతల తృప్తి కోసం చేపట్టిన ఈ కార్యక్రమం సమాజంలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల ముఖాల్లో కనిపించిన సంతృప్తి ఈ కార్యక్రమం యొక్క నిజమైన విజయంగా నిలిచిందన్నారు ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచార సమితి ప్రతినిధులు మాట్లాడుతూ అన్నదానం అన్నింటిలోకెల్లా ఉత్తమ దానమని ఈ సేవా కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా నిరంతరంగా ప్రతీ అమావాస్య రోజున పట్టణంలోని ఏదో ఒక ప్రదేశంలో కొనసాగిస్తామని వెల్లడించారు ఈ పవిత్ర సేవా కార్యక్రమానికి సహకరించిన దాతలు స్వచ్ఛంద సేవకులు ఆలయ అర్చకులు నిర్వాహకులకు సమితి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది

ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనీ పూజా కార్యక్రమాలు పూర్తి చేసి అన్న ప్రసాద వితరణ ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కమిటీ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ కన్వీనర్ గంప శివకుమార్ కోశాధికారి మంచాల రమేష్ కమిటీ సభ్యులు కంతం సదాశివ పల్లెర్ల మహేందర్ కట్కం రంజిత్ శ్రీపతి రమేష్ మంచాల రాజలింగం కాలనీ వాసులు కందుకూరి అశోక్ గుంటుక సాగర్ భాను కిరణ్ అల్లే వేణు పద్మిని నర్సయ్య స్వచ్ఛంద సేవకులు ఎలిమిల్ల మనోజ్ కుమార్

బచ్చు శ్రీనివాస్ గరిపెల్లి శ్రీనివాస్ ఆడెపు నరేష్ అల్లాడి ప్రవీణ్ అడువాల ప్రభాకర్ సమ్మెట మల్లయ్య వనపర్తి ఆంజనేయులు అల్లాడి మహేష్ నార్ల ప్రకాష్ తాటికొండ కృష్ణ ప్రహ్లాద్ చెన్న నరహరి తడక రాజు చాద శ్రీనివాస్ కూర గాయాల శేఖర్ పిన్నం శెట్టి జనార్ధన్ మంచాల రోజా రమణి గంప రమ వనపర్తి రమ్య బచ్చు రమ తదితరులు పాల్గొన్నారు

# ధరూర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కటింగ్ చేసి రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసినమాజీ జెడ్పిటిసి సభ్యురాలు పద్మ వేంకటేశ్వర రెడ్డి*

**గద్వాల, ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పద్మ వేంకటేశ్వర రెడ్డి పాల్గొని కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజే శారు అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికుడు కేసీఆర్ అని కొనియాడారు బహుజనుల సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల బిసి అభ్యున్నతికి కుల వృత్తుల గౌరవాన్ని పెంచడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు కేసీఆర్ పూర్ణాయుష్యుడితో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ ప్రజా సేవలో కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాజకీయాల్లో ఆయన పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకమని రాష్ట్ర అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిదని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు పద్మ వేంకటేశ్వర రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు రాష్ట్రాన్ని సాధించి నీళ్లు కరెంటు గోస తీర్చిన నాయకుడిగా కల్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయలు కేసీఆర్ కిట్ అందించిన నాయకుడు,రైతు బంధు లాంటి గొప్ప కార్యక్రమం తెచ్చి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇచ్చి,కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందించి వృద్దులు వితంతువులకు ఆసరా పెన్షన్ 200/–రూపాయల నుండి 2,016/– రూపాయలు అందించి గురుకులాల ద్వారా పేద పిల్లలకు అద్భుతమైన విద్య అందించిన నాయకుడిగా ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరకాలం నిలిచిపోతారని పద్మ వేంకటేశ్వర రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజారెడ్డి వెంకటేష్ నాయుడు అల్వాలపాడు ప్రతాప్ రేవుల పల్లి మునిరెడ్డి,చంద్రశేఖర్ అబ్రహం గోపాల్ రెడ్డి జాంపల్లి రవి,పెద్దపాడు ఆంజనేయులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్-2026 లో 'షైన్ ' ప్రభంజనం



**M. Prashanthi**
(App. No. 260310378274)
**95.23**



**M. Deekshitha**
(App. No. 260310461749)
**95.22**



**Rupa Sri Lakshmi**
(App. No. 260310231876)
**94.51**



**R. Sourab Varma**
(App. No. 260310210843)
**94.23**

**హసన్ పర్తి, ఫిబ్రవరి 17 వుదయం ప్రతినిధి) :**

జేఈఈ మెయిన్స్–2026 ఫలితాలలో 95.23, 95.22 పర్సంటైల్స్ సాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, ఆరూరి కవిత, మూగుల రమేష్లు సంయుక్తంగా తెలియజేశారు. సోమవారం రోజున విడుదల చేసిన జేఈఈ మెయిన్స్–2026 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈఈ మేయిన్స్, అడ్వాన్స్ మరియు నీట్లలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్ అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సంటైల్ సాధించిన 2. -95.23 (260310378274), 2 -95.22 (260310461749), -94.51 (260310231876), -94.23 (260310210843), 3. -92.38 (260310551812), 2.8- 92.11 (260310590178), 2.5- 92.09 (260310265638) 2 జరిగింది. వీరితో పాటుగా 28 మంది విద్యార్థులు 85.0పర్సెంటైల్ పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు.అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ, మోటివేషన్తో మామూలు విద్యార్థులను కూడా మెరికలు తిరిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపైన వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలనే ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమములలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐఐటి కో–ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్, కళాశాలల ప్రిన్సిపల్స్ మారబోయిన రాజు గౌడ్,శ్రీనివాస్, ప్రశాంత్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ సమాజానికి మార్గదర్శకులు...

## జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

**జగిత్యాల ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**



సీనియర్ సిటిజన్లు పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన సమిండ్ల వాణి శ్రీనివాస్ దంపతులను మంగళవారం వారి స్వగృహంలో సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్చాలు అందించి మెమంటోలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సమిండ్ల వాణి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వయోవృద్ధులకు చేస్తున్న సేవలను అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం పెన్షనర్ల కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి నాయకులు పి అశోక్ రావు వి ప్రకాష్ రావు కే సత్యనారాయణ కే ఆంజనేయులు బాలయ్య ఎండి యాకూబ్ సయ్యద్ యూసుఫ్ ఎండి ఇక్బల్ జాఫర్ బొల్లం విజయ్ జిల్లా డివిజన్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు

# డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థుల విజయకేతనం...

**కోరుట్ల ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**



శాతవాహన యూనివర్సిటీ సోమవారం మధ్యాహ్నం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ (ఆర్25) ఫలితాలలో రామక్రిష్ణ విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు బీఎస్సీ విభాగంలో ఈర్నాల శృతి 9.64 జిపిఏ పిట్టల ప్రవళిక 9.48 జిపిఏ నేమూరి స్పందన 9.08 జిపిఏ సారా ముస్తాక్ హుస్సేన్ 9.08 జిపిఏ కైరంకొండ కీర్తన 9.04 జిపిఏ బీకాం విభాగంలో మామిడిపల్లి పల్లవి 8.88 జిపిఏ ముస్కాన్ 8.88 జిపిఏ ఇప్పకాయల హరిణి 8.84 జిపిఏ జేము హరిణి 8.84 జిపిఏ రాచకొండ మాధవ్ 8.84 జిపిఏ బిఎస్సి విభాగంలో కోడూరి రేణుక 8. 76 జిపిఏ శివరాత్రి వైష్ణవి 8.64 జిపిఏ ధ్యావనపల్లి హర్షిత 8.52 జిపిఏ నాగేల్లి వర్ష 7.44 జిపిఏ బిబిఏ విభాగంలో బత్తిని శ్రావణి 7.0 జిపిఏ గుగ్గిళ్ళ శివాని 6.28 జీపీఏ సాధించారు జగిత్యాల జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాద రామక్రిష్ణ సన్మానించారు ఈకార్యక్రమంలో డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపల్ బిజ్జారపు ప్రవీణ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ రాజు కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు

# రాజకీయ విద్వేషానికి నిదర్శనమే

## జిల్లా అధ్యక్షుడిపై దాడి

*బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి*

**జగిత్యాల ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**



బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుపై జరిగిన దాడి రాజకీయ విద్వేషం విష ప్రచారాల నేపథ్యమేనని ఇది అన్యాయమని బిజెపి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి అన్నారు మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మెట్ పల్లిలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పై జరిగిన దాడిని బీజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు కొందరు నాయకులు యాదగిరి బాబు ఎదుగుదలను ఓర్వలేక రాజకీయ విద్వేషంతో పుట్టించిన పుకార్ల మూలమే ఈ దాడికి కారణమన్నారు మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లకు విప్ జారీ చేయలేదని కొందరు తప్పుడు ప్రచారాలు చేసి కొందరు కార్యకర్తలను ఉసిగొల్పి పార్టీ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేయించడం దుర్మార్గం అన్నారు ఇలాంటి చర్యకు పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని భవిష్యత్ లో మరోసారి ఇలాంటి సంఘటన జరుగకుండా చర్యలు ఉండాలని తిరుపతి డిమాండ్ చేశారు ఇలాంటి దాడులను బిజెపి పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు కొందరు నాయకులు తమ స్వార్థం కోసం ఇతర పార్టీలకు ఓటేస్తే జిల్లా అధ్యక్షున్ని నిందించి వారిపై దాడి చేయడం అన్యాయం అని నలువాల తిరుపతి అన్నారు

# నూతన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లకు సన్మానం

*కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు*







కోరుట్ల ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి) నూతనంగా ఎన్నికైన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాల వేసి శాలువాతో సన్మానించారు వీరితోపాటు కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్లు అహ్మద్ కోరుట్ల పట్టణ 17వ వార్డు కౌన్సిలర్ శోగ్రబిలను సన్మానించారు కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజా సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని పట్టణాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మాజీ సర్పంచ్ రాజ భూమయ్య షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# నూతన మున్సిపల్ చైర్మన్ సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

**మెట్ పల్లి ఫిబ్రవరి 17 (వుదయం విలేఖరి)**



మెట్పల్లి పట్టణ మున్సిపల్ చైర్మన్గా నూతనంగా ఎన్నికైన మైలారం లింబాద్రిని మెట్పల్లి పట్టణంలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మాజీ సర్పంచ్ రాజ భూమయ్య షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# ఆహార నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు చేయాలి

**– జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ, ఫిబ్రవరి 17 (వుదయం జిల్లా ప్రతినిధి) :**



జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్పై ఆహార నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసేలా సంయుక్త తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి తదితరులతో కలిసి కలెక్టర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, విద్యా శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బ్రహ్మజీ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీలు, జారీ చేసిన లైసెన్సులు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హోటల్స్, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, హాస్టల్స్‌పై ఫుడ్ సేఫ్టీ మరియు మున్సిపల్ అధికారుల సంయుక్త బృందాలతో వారానికి కనీసం మూడు రోజులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వారాంతంలో తనిఖీల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొన్నారు.ఆహార పదార్థాల నాణ్యత నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ట్రేడ్ లైసెన్సులు, లైసెన్సులు చెల్లుబాటు అయ్యేలా ఉన్నాయా లేదా అనేది తనిఖీ చేయాలని అన్నారు.హోటల్స్, హాస్టల్స్‌లో ఉపయోగించే తాగునీరు, ఆర్ఓ వాటర్ ప్లాంట్ల పనితీరును తరచుగా తనిఖీ చేయాలని, అవసరమైతే నీటి నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించాలని సూచించారు. ఆహార పదార్థాలతో పాటు వంటగదులు, నిల్వ గదులు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఆహార పదార్థాలు విక్రయించే స్ట్రీట్ వెండర్లు తప్పనిసరిగా అనుమతులు, లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా హోటల్స్, తినుబండార కేంద్రాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, అవసరమైతే ఆహార నమూనాలను పరీక్షలకు పంపాలని ఆదేశించారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆహార నాణ్యతపై రాజీ ఉండకూడదని, నిబంధనలు పాటించని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డీఈవో గిరిరాజ్ గౌడ్, డిసిఎస్ఓ వాజిద్ అలీ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చండూరులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలతో సందడి చేసిన పార్టీ శ్రేణులు

చండూరు, ఫిబ్రవరి 17
( వుదయం విలేఖరి)



చండూరు మున్సిపాలిటీలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా చండూరు మండల మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ జడ్పీటీసీ అన్నెపర్తి శేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కేసీఆర్ చేసిన త్యాగాలు, ఆయన నిరంతర పోరాటం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి నాయకత్వం గురించి వివరించారు. పేదల సంక్షేమం, రైతు బాంధవ పథకాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో రాష్ట్రాన్ని దేశంలో ప్రత్యేక స్థానంలో నిలిపారని కొనియాడారు.ప్రస్తుత బీఆర్ఎస్ కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కొండ్రెడ్డి మధు, సామ సుజాత యాదవ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ కోసం ఆయన చేపట్టిన దీక్షలు, ఉద్యమాలు, ప్రజలలో నింపిన ఆత్మవిశ్వాసం చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. జన్మదిన వేడుకలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలకు వేదికయ్యాయి. పేదలకు అన్నదానం, మొక్కల నాటకం, రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా సేవా భావాన్ని చాటుకున్నారు. యువత రాష్ట్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. మొత్తానికి, చండూరు మున్సిపాలిటీలో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ , గుంటి వెంకటేశం ,మండల అధ్యక్షుడు పాటల వెంకన్న ,మాజీ సర్పంచ్ రామగిరి సుభాష్ , బొద్దు సతీష్ ,మాజీ మండల అధ్యక్షుడు వెంకన్న , తాడిశట్టి సంతోష్ , భూతరాజు వెంకన్న, ఇరిగి గురునాథం, ఇరిగి రామకృష్ణ ,భూతరాజు యాదగిరి , కళ్యాణ్, శిర్దపల్లి సర్పంచ్ దామెర రాములు,రావుల రజిత రవి, ఉపసర్పంచ్ ఆంజనేయులు, దశరథ, చంద్రశేఖర్, దొంతరగొని వెంకటేష్ ,బొమ్మర బోయిన రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం.

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, ఫిబ్రవరి 17
( వుదయం విలేఖరి)

సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం మంజూరు చేసి, భూనిర్వాసితుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణకు సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందించామని అన్నారు. సుబాబుల్ చెట్లకు అటవీ శాఖ చే అంచనాలు చేయించి, పరిహారం అందించామన్నారు. రైతుల కోరిక మేరకు అటవీశాఖ అధికారులచే మరోసారి పరిశీలనలు చేసి, సుబాబుల్ చెట్ల విషయమై తగు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్ గా తనకున్న అధికారాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేసినట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, పనులకు ఆటంకం కల్గించవద్దని కలెక్టర్ అన్నారు.

సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాల భూ నిర్వాసిత రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్



ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహా రావు, ఇర్రిగేషన్ ఇఇ కె. బాబూరావు, డిఇ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి

# సర్పంచులు నాయకత్వం వహించాలి

నూతన సర్పంచులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)

గ్రామాల సమగ్రాభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కెవిఎం ఓల్డ్ క్యాంపస్ లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు విడతల వారీగా శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండవ విడత శిక్షణ కార్యక్రమం 17-02-2026 నుండి 21-02-2026 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు.రెండవ విడతలో భాగంగా అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన 233 మంది నూతన సర్పంచులు శిక్షణలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలు, బాధ్యతలు, కర్తవ్యాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అన్నారు.శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందుతున్న అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించి తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సర్పంచులు నిరంతరం పర్యవేక్షించి చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదో పరిశీలించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.జిల్లాలో ఉన్న పర్యాటక అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లందు పూబెల్లి, రోళ్ళపాడు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లోని కారుకొండ, జూలూరుపాడు ప్రాంతంలోని వ్యవసాయ విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశముందని తెలిపారు.
సర్పంచులు పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయ వనరులు సృష్టించవచ్చని, పశుసంపద అభివృద్ధి, మేత సంపద పెంపుతో ప్రభుత్వ సబ్సిడీలుగ్రామాల్లో పొందే అవకాశముందని వివరించారు.18 నుండి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి యువతను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సర్పంచులను కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సర్పంచులకు శిక్షణ కిట్లను అందజేశారు. గ్రామ పాలనకు అవసరమైన మార్గదర్శక పుస్తకాలు, చట్టపరమైన సూచనలు, అభివృద్ధి పథకాల సమాచార పత్రాలు తదితర అంశాలు కిట్లలో అందజేయబడినట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి , డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు

# మౌలిక వసతులు కల్పించాలి



–జిల్లా కలెకర్ తేజస్ నంద్ లాల్ పవార్
సూర్యాపేట జిల్లా
( వుదయం విలేఖరి)

ఫిబ్రవరి 19 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృష్ట్య జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్,విద్యుత్, మెడికల్ అండ్ హెల్త్, పంచాయితీ, ముస్లిం మత పెద్దలతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్రాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మసీదుల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధిలైట్లు మరమ్మతులపై తక్షణమే స్పందించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. ప్రధాన పట్టణాలలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీ కి సూచించారు. ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గంట ముందుగా కార్యాలయంను విడిచి వెళ్ళుటకు అన్ని శాఖల అధికారులు అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ, జెడ్పి సీఈవో శిరీష, ఆర్డిఓ వేణుమాధవ్, సూర్యాపేట కోదాడ,హుజూర్నగర్ మున్సిపల్, కమిషనర్లు హనుమంత రెడ్డి రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మతపెద్దలు ,సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ షఫీఉల్లా అంజాద్ అలీ సూర్యాపేట మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాది ఖానా కబ్రిస్తాన్ చైర్మన్, గాయబ్, అఫ్రర్, ఖలీల్ అహ్మద్ ఆఫీజ్, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ, ముస్లిం మత పెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదివేలా ప్రాథమిక పాఠశాల

## ఉపాధ్యాయులు బోధన ప్రక్రియలు నిర్వహించాలి



- అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీ
ఖమ్మం , ఫిబ్రవరి 17
( వుదయం విలేఖరి)

ఈరోజు ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలలోని మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఒక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దీనికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్యజైని అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదివేలా ప్రతి టీచర్ బాధ్యత వహిస్తూ బోధన అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని కోరారు.
అదేవిధంగా వారి వారి పాఠశాలల్లో జరుగుతున్న ఎవ్రీ చైల్డ్ రైట్స్ అనే కార్యక్రమం ప్రగతిని సమీక్షించారు.
అదేవిధంగా ఫౌండేషనల్ లీటరసీ మరియు న్యూమరసికి సంబంధించి మరియు ఎఫ్ ఎల్ ఎన్ శాంపిల్ స్టడీ కు సంబంధించి మరియు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కు సంబంధించిన టువంటి పలు కీలక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్
రెడ్డి మరియు ఏడు మండలాల విద్యాశాఖ అధికారులు మరియు ఏడు మండలాలకు సంబంధించిన ప్రాథమిక పాఠశాలల HM లు పాల్గొన్నారు

# తల్లి కూతురు అదృశ్యం..

మేడిపల్లి
ఫిబ్రవరి 17(వుదయం ప్రతినిధి):





కుటుంబ కలహాలతో తల్లి తన కూతురితో సహా అదృష్టమైన సంఘటన మంగళవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మహమ్మద్ వసీం అక్రమ్ ఖాన్ (29 )గణపతి కాలనీ, హేమ నగర్ లో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. తనకు వివాహం అయ్యి మూడు సంవత్సరాలు అవుతుందని, తమకు ఒక సంవత్సరం ఆరు నెలల పాప ఉందని పేర్కొన్నాడు. గత కొన్ని నెలలుగా తన భార్య మలైక (21), ఒక వ్యక్తితో తరచూ ఫోన్ మాట్లాడుతుండడంతో ఇదే విషయంలో భార్యను ప్రశ్నించగా ఆమె ఖండించిందని, ఈ నెల 15 నాడు సాయంత్రం నాలుగు గంటలకు భార్య తన కుమార్తెతో కలిసి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వారి కోసం వివిధ ప్రాంతాల్లో వెతికిన ఆచూకి లభ్యం కాలేదు. అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు భర్త పిర్యాదు చేశాడు.పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి చేసి ధర్యాప్తు చేపట్టారు.

# సబ్సిడీ పై రోటవేటర్లు, ట్రాక్టర్ పనిముట్లు

వేంసూర్ ,ఫిబ్రవరి 17
(వుదయం ప్రతినిధి )



రాయితీ పై రోటవేటర్లు, ట్రాక్టర్ పనిముట్లు వేంసూరు, వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా మండలంలోని రైతులకు సబ్సిడీపై రోటవేటర్లు, ట్రాక్టర్ పనిముట్లు పొందేందుకు దరఖాస్తులు చేయాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి రామమోహన్ పేర్కొన్నారు .2025- 26 ఆర్థిక సంవత్సరానికిగాను వేంసూరు మండలానికి 6 రోటావేటర్లు, 11 ట్రాక్టర్ పని ముట్లు సబ్సిడీ పై అందించేందుకు బడ్జెట్ కేటాయింపు జరిగిందన్నారు. ఈ పరికరాలు కావలసిన రైతులు ఈనెల 18 వ తేదీ లోపు వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్ సి అగ్రికల్చర్ పర్పస్) ఆధార్, పట్టాదారు
పాసుపుస్తకం, పాసుపోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

నిజాంసాగర్, ఫిబ్రవరి 17(వుదయం ప్రతినిధి):



నిజాంసాగర్ మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్కు పాల్పడిన ముగ్గురు వ్యక్తులకు కోర్టులో న్యాయమూర్తి జైలు శిక్ష విధించడం జరిగిందని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని అచ్చంపేట గ్రామపంచాయతీ పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన గున్కుల సాయిలుకు రూ 5 వేల రూపాయల జరిమానాతో పాటు 15 రోజుల జైలు శిక్ష, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నీరుడి రాములుకు 15 రోజులు జైలు శిక్షతో పాటు రూ 5000ల జరిమానా, ఆరేపల్లికి చెందిన చాకలి విజ్జ్, YTకుమార్కు 15 రోజుల జైలు శిక్ష, రూ 5000ల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

# పల్లె దవాఖానను సందర్శించిన జిల్లా వైద్య శాఖ అధికారి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ఇల్లందు పట్టణంలోని పల్లెధవాఖాన సబ్ స్టేషన్ను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ఆరోగ్య సూచికలను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం యూఎఫ్డబ్ల్యూసీ ఇల్లందు మరియు రొంపేడు, కొమరారం, గుండాల, సులహానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్యంగా:ఎన్సీడీ స్క్రీనింగ్ నవీకరణలుఅనీమియా ముక్త భారత్ కార్యక్రమం సమర్థ అమలుసమతుల్య ఆహారం ప్రాముఖ్యతఈట్ రైట్ – డ్రింక్ రైట్ పై అవగాహన
అన్ని ఆరోగ్య కార్యక్రమాల సూచికల్లో పురోగతి సాధనవంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మధువారన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, మోహన్ డి పి ఎం ఓ మరియు ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## కాశీ విశ్వనాథుని ఆలయంలో

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నిజాంసాగర్, ఫిబ్రవరి 17(వుదయం ప్రతినిధి):

బిచ్కుంద మండల కేంద్రంలోని శ్రీ సద్గురు బస్వలింగప్ప స్వామి సంస్థాన్ మఠంలో మఠాధిపతి సోమాయప్ప ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మంగళవారం కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పరమ శివుడి ఆశీస్సులతో జుక్కల్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం మఠంలో ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలను ప్రజల మధ్యలో కూర్చొని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమాల్లో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా దుద్దెడ శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు



కొండపాక ఫిబ్రవరి 17
(వుదయం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా బీఆరెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలోదుద్దెడ శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వెలికట్ట చౌరస్తాలోకి చేరుకున్న వందలాదిమంది బిఆర్ఎస్ శ్రేణుల మధ్యలో కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన సంబురాల నుఘ న ంగాప జ రుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్, రైతు బంధుమాజీ కన్వీనర్ ర్యాగళ్ల దుర్గయ్య, సీనియర్ నాయకులు అనంతల ప్రశాంత్, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సబ్బండవర్ణాల సంక్షేమం కోసం ఎనలేని కృషిచేసి, బంగారు తెలంగాణకు బాటలు వేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు దుద్దెడ శంభు దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ, రెండు సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కెసిఆర్ తిరిగి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కొండపాక మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు , గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 15 వార్డు కౌన్సిలర్ కు విప్ జారీ చేసిన ఎమ్ ఐ ఎమ్ పార్టీ అధినేత

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 17 :**




గద్వాల జిల్లాలో ప్రజాస్వామ్యము నడుస్తున్నదా లేక పైసాస్వామ్యము నడుస్తున్నదా అని ఎమ్ ఐ ఎమ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మున్నాబాష అన్నారు. జిల్లా లో అధికారంలో ఉన్నామని బెదిరింపులా కేక కాసులతో కొనడాలా, పోలీసులను వాడుకొని ప్రజాస్వామ్యాన్ని చేయడం ఎంత వరకు సబబు. కౌన్సిల్ సభ్యులను ఖైదీల లాగ మున్సిపాలిటీలోనికి తరలించడం ఎంత వరకు సబబు. ఇన్ని నిర్బంధాల మధ్య ఏర్పడిన కౌన్సిలింగ్ ప్రజాసేవ చేస్తుందా లేక ఎమ్మెల్యేకు కాపలాగా ఉంటుందా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఎమ్మెల్యే నిలబెట్టిన సభ్యులని వార్డు ప్రజలు ఓడించారు. ఇంత వ్యతిరేకత ఉన్న నీకు నీ ప్యానల్ ను మునిసిపాలిటీలో కూర్చోబెట్టడం న్యాయంగా ఉందా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా వేరే పార్టీ నుండి గెలిచిన సభ్యులను సంతలో గొర్రెల్లాగా 30,40 లక్షలకు కొనడం ప్రజలు గమనిస్తున్నారని, ఎదురు తిరిగే సమయం వస్తుందన్నారు. నిన్ను తిరస్కరించి నువ్వు పెట్టిన సభ్యులను చిత్తుచిత్తుగా ఓడించిన వార్డు ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. అందుకే మేము కోర్టును ఆశ్రయిస్తున్నాం. న్యాయస్థానంలోనే మా హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. 16 గంటల ముందే విప్ జారీ చేసినా కూడా అధికారులు మాకు సహకరించలేదు. టైమ్ ఐపోయింది అని తెలిపారన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించబోతున్నాం. జరుగుతున్న తంతు గద్వాల ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అల్తాఫ్ హుస్సేన్, మండల అధ్యక్షుడు ఎండి రఫీ, జిల్లా ట్రెజరర్ షర్ఫుద్దీన్, నాయకులు. హమీద్, అస్లాం, అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

# రైతాంగ ఐక్య బలోపేతానికై జాతీయ మహాసభలు

**వరంగల్ వుదయం ప్రతినిధి ఫిబ్రవరి 17.**

పాలకుల రైతు వ్యతిరేక వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త రైతాంగ ఐక్య ఉద్యమాలను ఉధృతం చేసేందుకు మే 12 13 14 తేదీల్లో వరంగల్ లో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక (టిఎస్డిఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీరస్వామి పిలుపునిచ్చారు.

ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రైతు మహాసభల జయప్రదానికై ఆహ్వాన సంఘం సమావేశం ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ చారుబౌలిలోని నోబుల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వినాయక రెడ్డి, కూరపాటి వెంకటనారాయణ, డాక్టర్ వీరస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాల పేరుతో దేశీయ రైతులను దివాలా తీయించి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అమెరికన్ సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక అయినా వ్యవసాయ రంగంపై సుమారు 70 శాతం మంది ప్రజానీకం ఆధారపడి జీవిస్తున్న కేంద్ర బడ్జెట్ లో మాత్రం కేవలం మూడు శాతం మాత్రమే నిధులు కేటాయించడం రైతుల వ్యవసాయంపై కేంద్రానికి ఉన్న ప్రేమ ఎలాంటిదో అర్థమవుతుంది అన్నారు. పంటలు పండించడానికి కావాల్సిన విత్తనాలు ఎరువులు పురుగుమందులు యంత్రాలు ధరలు విపరీతంగా పెంచి రైతులు పండించిన పంటలకు మాత్రం కనీస మద్దతు ధర చట్టం చేయకుండా నష్టపోయే విధంగా మార్కెట్ వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమం ఎంతో స్ఫూర్తిదాయకమని అలాంటి రైతాంగ ఉద్యమాల నిర్మాణం కోసం ఉత్పత్తి ఖర్చులు తగ్గించాలని దేశవ్యాప్త పోరాటాలను నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో రైతాంగాన్ని రాజకీయాల కతీతంగా ఐక్యం చేసేందుకు ఉత్తర




భారత దేశంలోని జమ్మూరి కిసాన్ సభ (జే కే ఎస్) మరియు అఖిలభారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) ఐక్యమవడానికి మే 12 13 14 తేదీల్లో పోరాటాల గడ్డ వరంగల్లో జాతీయ రైతు మహాసభలను నిర్వహించడం ఎంతో హర్షించదగినవని ఈ మహాసభల జయప్రదానికై రైతు శ్రేయోభిలాషులు, అన్ని వర్గాల ప్రజానీకం రాజకీయాలకతీతంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జాతీయ నాయకులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జ్ గాదగోని రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య, రాష్ట్ర నాయకులు కుసుంబ బాబురావు తుకారాం నాయక్ ఎండి ఇస్మాయిల్ నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ ప్రజా సంఘాల రాష్ట్ర కార్యదర్శులు గోనె కుమారస్వామి నర్రా ప్రతాప్ వంగల రాగసుధ కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున కుంభం సుకన్య మంద రవి మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ కనకం సంధ్య నేల రవీందర్ మాస్ సావిత్రి పోతుకంటి కాశి కొత్తకొండ రాజమౌళి కేశెట్టి సదానందం మాలోత్ ప్రత్యూష మహమ్మద్ మెహబూబ్ భాష గనిపాక ఓదేలు ఐతం నాగేష్ పరిమళ గోవర్ధన్ రాజు చుక్క ప్రశాంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడకు జీవిత ఖైదు

**దమ్మపేట ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి):**

దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో మల్కారం గ్రామంలో గుడిమెట్ల సుబ్బలక్ష్మి మరియు గుడిమెట్ల గురువారావు లను హత్య చేసిన కేసులో నిందితుడైన మల్లవరపు శ్రీనివాసరావు కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జ్ వసంత్ పాటిల్ మంగళవారం రోజు సదరు ముద్దాయికి జీవిత కాలపు శిక్ష మరియు 1000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఈ యొక్క కేసు విచారణ చేపట్టిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ బాలకృష్ణ, సిఐ ను మరియు ఈ యొక్క కేసు కోర్టు నందు సక్రమంగా ట్రైల్ నడిపించిన కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్ ను భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు ను మరియు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ను మరియు అశ్వారావుపేట సిఐ ను సదరు కోర్టు కానిస్టేబుల్ ను అభినందించారు.

# ఈనెల 21వ తేదీ నుండి పత్తి కొనుగోలు నిలిపివేత

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 17(వు దయం జిల్లా ప్రతినిధి):**

భారత పత్తి సంస్థ వారి యొక్క మద్దతు ధర కొనుగోళ్లు 21.02.2026 తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా నిలిపివేయబడునని జిల్లా మార్కెటింగ్ అధికారి అధికారి ప్రవీణ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత పత్తి సంస్థ వారు, సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి ద్వారా తెలిపారు అని అన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లాలోని పత్తి రైతులందరూ, ఇప్పటి వరకు పత్తిని అమ్ముకోకుండా ఉన్న వారెవరైనా, 20.02.2026 లోగా అందుబాటులో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రానికి కాపాస్ కిసాన్ అప్ లో స్లాట్ బుక్ చేస్కొని వెళ్ళి విక్రయించాల్సిందిగా కోరారు.

# మంథనిలో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ

**మంథని, ఫిబ్రవరి 17 వుదయం ప్రతినిధి :**

## ముగిసిన నెల రోజుల భజన మహోత్సవం
## శ్రీ వాగుగడ్డ హనుమాన్ దేవాలయంలో అన్నప్రసాద వితరణ
## భక్తుల జనసందోహం



మంత్రపురిగా ప్రసిద్ధి గాంచిన మంథని పట్టణంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి. స్థానిక వాగుగడ్డ శ్రీ హనుమాన్ దేవాలయంలో మాఘమాసాన్ని పురస్కరించుకొని, విశ్వహిందూ పరిషత్ (VHP) మంథని శాఖ మరియు స్థానిక వీధి కుటుంబ సభ్యుల సహకారంతో గత నెల రోజులుగా సాగిన భజన కార్యక్రమాలు మంగళవారం అత్యంత వైభవంగా ముగిశాయి.

**17 భజన మండళ్ల కోలాహలం**


గత జనవరి 19న ప్రారంభమైన ఈ భజన యజ్ఞం, నెల రోజుల పాటు ప్రతిరోజూ సాయంత్రం 7:30 నుండి 9:00 గంటల వరకు మంథనిలోని 17 భజన మండళ్ల భాగస్వామ్యంతో భక్తిశ్రద్ధలతో సాగింది. ముగింపు రోజైన నేడు చక్రి భజన కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యుల సహకారంతో సుమారు 1500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

**12 నెలల ఆధ్యాత్మిక సంకల్పం**

విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. హిందువులందరినీ ఐకమత్యం చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. మంథనిలో ఉన్న ఒక్కో దేవాలయంలో నెల రోజుల చొప్పున, సంవత్సరం పొడవునా (12 నెలలు) నిర్విరామంగా భజన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించినట్లు తెలిపారు. ప్రజల నుండి వస్తున్న విశేష ఆదరణ చూస్తుంటే మంత్రపురి త్వరలోనే గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**పాల్గొన్న ముఖ్యులు**

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మంథని బాధ్యులు రావుల సతీష్, ఉపాధ్యక్షులు బోట్ల ఆంజనేయులు, దొరగొర్ల రవీందర్, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కెక్కెర్ల అనిల్, సురేందర్, సుదర్శన్, కనుకుంట్ల స్వామి, ప్రచార ప్రముఖ్ తూర్పాటి రాము పాల్గొన్నారు. అలాగే మహిళా శక్తి ప్రముఖ్ రావికంటి రేణుక, సత్సంగ ప్రముఖ్ మెడగోని రాజమౌళి గౌడ్, సహాయ కార్యదర్శి గుండా శ్రీనివాస్, కొమురవెల్లి హరీశ్ గుప్తా, మరియు దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్ మంథని బృందం చేస్తున్న ఈ కృషిని హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు మరియు పట్టణ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.




# మంథనిలో మిన్నంటిన కేసీఆర్ జన్మదిన వేడుకలు

- **అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత ఆయనదే**

**మంథని, ఫిబ్రవరి 17 వుదయం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు మంథని పట్టణంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు.

**ఘనంగా కేక్ కటింగ్**

పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై పుట్ట మధూకర్ అనే నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది.

**నాయకుల ప్రసంగం**

ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. "అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తన పోరాట పటిమతో సుసాధ్యం చేసిన మహనీయుడు కేసీఆర్. తెలంగాణ ప్రదాతగా ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో నిలిచిపోతాయి" అని కొనియాడారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు**

ఈ వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె. యాకోబ్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య పాల్గొన్నారు. వారితో పాటు నాయకులు పుప్పాల తిరుపతి, దాసరి ధర్మేందర్, మైనార్టీ నాయకులు ఆసిఫ్ ఖాన్, ఆరిఫ్ ఖాన్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు

# నియోజకవర్గవ్యాప్తంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- **పుట్ట మదన్న ఆదేశాలతో ఊరూరా సంబరాలు**

**మంథని, ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి):**




తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు మంథని నియోజకవర్గవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పుట్ట మధూకర్ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కేసీఆర్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

**నియోజకవర్గవ్యాప్తంగా హోరెత్తిన సంబరాలు**

నియోజకవర్గంలోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హర్, కాటారం, మహదేవ్ పూర్, మహాముత్తారం, పలిమెల మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. ప్రధాన చౌరస్తాల్లో కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి, కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.

**ముఖ్య నేతల స్పందన**

ఈ సందర్భంగా మండల స్థాయి నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన మహనీయుడు కేసీఆర్ అని, ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కొనియాడారు. పుట్ట మధూకర్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త కేసీఆర్ పుట్టినరోజును ఒక పండుగలా జరుపుకున్నారని తెలిపారు. మళ్ళీ కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించండి

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి) :**

## కోర్టు ఆదేశానుసారమే.. భూదాన భూముల్లో పేదల ఇళ్లు
## న్యాయస్థానం ఆదేశాలను గౌరవించాలి
## జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి




కోర్టు ఆదేశానుసారం భూదాన భూముల్లో పేదలు ఇళ్లస్థలాలను నిర్మించుకున్నారని, వారికి వెంటనే నీటి వసతి, కరెంట్ సౌకర్యం తక్షణమే కల్పించాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2014లో వెలుగుమట్ల భూదాన భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించామని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఆ ఇళ్లస్థలాలకు కనీస వసతులు ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేయడం వారిని అక్కడ నుంచి వెళ్లగొట్టేందుకు కార్యక్రమాలు చేయడం బాధాకరమన్నారు. భూదాన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో రాజకీయ నాయకులు ఉన్నట్లు ఆరోపించారు. ఆ భూమి నుంచి పేదలకు భయభ్రాంతులకు గురి చేసి వెళ్లగొడితే ఆ భూమిని కబ్జా చేసే అవకాశం ఉంటుందని అనుకోవడం అమాయకత్వమన్నారు. జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వెలుగుమట్ల భూదాన భూముల్లో ఇళ్లస్థలాలు ఏర్పాటు చేసుకున్న వారికి తక్షణమే సౌకర్యాలు కల్పించాలని కోరారు. విజ్ఞతతో రాజ్యాంగం ప్రకారం కోర్టు అదేశాలను అనుసరించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. భూదాన భూములను అమ్మే హక్కు, కొనే హక్కు ఎవరికీ లేవని స్పష్టం చేశారు. కొంతమంది అధికారులు వెలుగుమట్ల భూములను ఆక్రమిస్తే న్యాయస్థానం ముందు నిలబడక తప్పదని హెచ్చరించారు. మీడియా సమావేశంలో భారత, చైనా మిత్రమండలి ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ మోహన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలంగాణ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి డి. విజయేందర్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు భద్రు నాయక్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఏసి నాయకులు రాంబాబు, యర్రా బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 17(వుదయం ప్రతినిధి)**




చెంచు ప్రజలందరూ ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ అన్నారు మంగళవారం నాడు జిల్లాలోని మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మొల్కమామిడి, మాచారం మాచారం కాలనీ లలో వైద్య ఆరోగ్య శాఖ నాగర్ కర్నూల్ మరియు ఐటీడీఏ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యులచే చెంచుల కోసం ప్రత్యేక వైద్య శిబిరము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ సందర్శించి శిబిరంలో చెంచులకు అందుతున్న వైద్య సేవలు మరియు వారికి జరుగుతున్న నిర్ధారణ పరీక్షలను పర్యవేక్షించారు. ఈ శిబిరంలో చెంచుల కోసం ప్రత్యేకంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. భవిష్య భరత్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో గారు మాట్లాడుతూ చెంచుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని చెంచుల కు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్య ఆరోగ్య శాఖ నుండి ఉచితంగా లభించే చికిత్సలను అందుకోవాలని, రెండు వారాలకు మించి దగ్గు మరియు జ్వరము బరువు తగ్గడం వంటి టీబి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని వైద్య సిబ్బందిని సంప్రదించి తగు పరీక్షలు చేయించుకుని పూర్తిస్థాయిలో చికిత్స తీసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా రక్తపోటు, మధుమేహము తదితర వ్యాధులకు కూడా నిర్ధారణ పరీక్షలు చేసుకొని వాటికి క్రమం తప్పకుండా చికిత్స తీసుకోవాలని ఆరోగ్య సిబ్బంది అందించే సలహాలను సూచనలను పాటించాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మరియు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వయసుల వారీగా మోతాదుల వారీగా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్ననూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుధాకర్, పీఎం జన్మన్ వాహన వైద్యాధికారి డాక్టర్ మోహన్, భవిష్య భారత్ సిబ్బంది , ఐటీడీఏ డిపిఎం సేవ్య నాయక్, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పత్య నాయక్ పై దాడి అమానుషం

**వెల్దండ ఫిబ్రవరి 17 (వు దయం ప్రతినిధి) :** ఆమన గల్ మున్సిపల్ చైర్మన్ గిరిజన నేత పత్య నాయక్ పై దాడి చేయడం అమానుషమని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెల్దండ గిరిజన సంఘం నాయ కులు ఖండించారు. మంగళవారం గిరిజన సం ఘం భవన్ లో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశం లో నాయకులు శంకర్ నాయక్ హరి కిషన్ ,అరుణ్, పంతు నాయక్ లు మాట్లాడారు టిఆర్ఎస్ నేత..ఉప్పల వెంకటేష్ గుండాలతో గిరి జన బిడ్డ పత్య నా యక్ పై దాడులు చేయటం మంచి పద్ధతి కాదని అన్నారు. ఉప్పల వెంకటే ష్ ,అతని అనుచరు ల పై ఎస్సీ ఎస్టీ కేసు నమో దు చేయాలని డిమాండ్ చేశారు. మీ ప్రభుత్వం వున్నపుడు దిగజా రుడు రాజకీయాలకు పాల్ప డ్డారని అన్నారు. ఉప్పల వెంకటేష్ నీ తాటాకు చప్పుడు కు భయపడమ ని అన్నారు. ప్రజా స్వామ్య పద్ధతిలో మున్సిపల్ చైర్మన్ ను ఎన్నుకోవ డం జరిగిందని గిరిజనులపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. ఉప్పల వెంకటేష్ నీ డబ్బు రాజకీయాలకు ఎవరు భయ పడరని అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణం అన్ని వి ధాల అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కార్డు రా మ్ ,రవి ,అంజి ,రామదాసు, లక్ష్మణ్ నాయక్ బా లు నాయక్ శ్రీను నాయక్ సుధీర్ నాయక్ సుమ న్, కిషన్ ,పాండు ,రాహుల్, రవీం దర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురులోక్ మాసంధ్ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి) :**




నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో ఏప్రిల్ 1 నుంచి 4 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు అధికారులు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వి.ఐ.పి మేనేజ్ మెంట్ జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. దేవాదాయ శాఖ పరంగా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు. ఆలయానికి, రథానికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ.వో తెలిపారు. జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం 15 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేయగా ప్రస్తుతానికి ఇద్దరు వచ్చి విధుల్లో చేరారని, మిగతా 13 మంది రెండు రోజుల్లో వస్తారని ఈ.వో తెలిపారు. గతేడాది మాదిరిగానే ఈ సారి ఆలయంలో సీసీ కెమెరాలు అమర్చుతామని ఈ. వో తెలపగా, పోలీసు శాఖ కోరినట్లు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ పరంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కొరకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎలాంటి ప్రాబ్లం లేకుండా చూడాలన్నారు. డోర్స్ తదితర దానికి సెప్టిక్ ట్యాంక్ మెయింటెనెన్స్ గ్రామపంచాయతీ వాళ్ళు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది వాకి టాకీలు కావాలని అధికారులు అడిగారు. దేవాదాయ శాఖ ఆర్ జె సి ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేయాలని 20 మందిని నియమించి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని దేవాలయంలో లోపల డెకరేషన్ చేయాలన్నారు. డిపిఓ 3 పర్యాయాలు షిఫ్ట్ పద్ధతిన 500 మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్వో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేయాలని మూడు క్యాంపులు పెట్టాలని మొబైల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. రెండు ఫైర్ వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ మొబైల్ టాయిలెట్స్ బస్సు ట్యాంకర్ దగ్గర బట్టలు మార్చుకొనుటకు వెదురు తడకలతో తాత్కాలిక బాత్రూమ్ స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరా కై 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలని మొబైల్ ట్రాన్స్ఫార్మర్, లుస్ లైన్స్ లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రవాణా సంస్థ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. తాసిల్దార్ కొత్తపల్లి కంట్రోల్ రూమ్ చూడాలని మద్దూర్ ఎంపీడీవో జాతర అయిన తర్వాత కూడా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. బడ్జెట్ కొరకు దేవాదాయ శాఖ తయారు చేయాలని. రెగ్యులర్ ఈవో ఉండాలని దేవాలయ ఫౌండర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్ కోరినారూ. ఎక్సైజ్ శాఖ రెండు మొబైల్ టీమ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ సీసీ కెమెరాలు బార్కెట్లు బందో బస్తు పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డి. ఎస్. పి. లింగయ్య, ఆర్. డి. ఓ. రామచందర్ అధికారులు, సి.ఐ.ఎస్.ఐ.దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**అందోల్ ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**

మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం లోని ఐబీ చౌరస్తాలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె గడ్డ నర్సింలు మాట్లాడుతూ కెసిఆర్ కృషితోనే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని, ఆయన 10 ఏళ్ల ముఖ్యమంత్రి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మోహన్ రాథోడ్ , మాజీ ఎంపీటీసీ కే. దశరథ్ , రాజు ప్రవీణ్ , శివరాం రాథోడ్,రవి, దుర్గయ్య,తుకారం నాయక్ ,సాయి కుమార్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మంత్రి ఆదేశాలు..విచారణ అంతంత మాత్రమేనా..!

## జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారదా..!

**అందోల్ ఫిబ్రవరి 17 (వుదయం ప్రతినిధి)**



సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో జోగిపేట పట్టణ ఏరియా 100 పడకాల ఆసుపత్రి లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇలాకాల్లోని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మారని వైద్యుల తీరు..ఈ ఫిర్యాదుల మేరకు సోమవారం సాయంత్రం జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి దామోదర రాజనర్సింహ ఆకస్మిక తనిఖీ చేశారు..విధుల్లో 23 మంది వైద్యులు ఉండగా.. అందుబాటులో మాత్రం ఒకే డాక్టర్ ఉండడం విశేషం..దీంతో ఆస్పత్రిలో కలిసి తిరిగిన మంత్రి దామోదర రాజనర్సింహ.. ఆస్పత్రి అన్ని రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. జోగిపేట ఆసుపత్రి ఇక మారదా అంటూ జిల్లా డిసిహెచ్ఎస్ అధికారిని ఫోన్లో సీరియస్ అయ్యారు. సంజాయిషీ నోటీసులు, షోకాజ్ నోటీసులు జారీ చేయడం కాదు .. వెంటనే విధుల్లో నుండి సస్పెండ్ చేయండి అని మంత్రి ఆదేశించిన సంగతి తెలిసిందే..ఈ ఆస్పత్రిలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి ఏమిటి అన్న పూర్తి వివరాలతో పాటు... ఈరోజు ఎంతమంది విధులకు రాలేదో వారి జాబితాను తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కు పంపాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు డిసిహెచ్ఎస్ డాక్టర్ షరీఫ్ మంగళవారం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి మధ్యాహ్నం చేరుకున్నారు.

అన్ని వార్డుల్లో కలిసి తిరిగి రోగులతో నేరుగా వారి సమస్యలను అడిగగా పేషెంట్ కు బెడ్ పైన రెస్ట్ గా ఉండేందుకు వీల్ బెడ్స్ ..రోగులకు వెస్ట్రన్ బాత్రూం కావాలి అని చెప్పడంతో ఆ అధికారి ఆ సమస్య కూడా తీరుస్తామని హామీ ఇచ్చారు..అలాగే అంబులెన్స్ సౌకర్యం గురించి రోగులను అడగగా.. 108 మాత్రమే ఉచితంగా సేవ చేస్తుంది ఆసుపత్రిలో ఉండే అంబులెన్స్ కు మాత్రం వెయ్యి రూపాయల డీజిల్ 200 బత్త ఇవ్వాలి అని వారు నేరుగా జిల్లా అధికారికి వెల్లడించారు.

వెంటనే ఆ డ్రైవర్ను పిలిపించిన డిసిహెచ్ఎస్ డబ్బులు వసూలు చేయడం ఏమిటి అని అడగగా.. ఇప్పుడు కొత్తగా కాదు సార్ గత 25 ఏళ్లుగా వసూలు చేస్తున్నామని చెప్పడం గమనార్హం.. మంత్రిగారి ఆదేశాల మేరకు షోకాస్ నోటీసులు సంజాయిషులు కాకుండా ఎంతమంది వైద్యులపై శాఖ పరమైన చర్య తీసుకుంటున్నారని పాత్రికేయులు అడగగా..మంత్రి వచ్చినప్పుడు ఆప్షన్ లో ఉన్న ఏడు మంది వైద్యులతో పాటు.. అలాగే చీటికిమాటికి దుమ్మాలు కొట్టే వైద్యుల పైన కూడా.. దీనికి తోడు ఔట్సోర్సింగ్ అంబులెన్స్ డ్రైవర్ పై కూడా 24 గంటల్లోపు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ కి నివేదిక పంపడం జరుగుతుందన్నారు.

ఈ ఆస్పత్రిలో మొత్తంగా 31 మంది డాక్టర్లు అవసరం ఉంది.. కానీ ప్రస్తుతానికి 20 పోస్టులు ఖాళీ ఉన్నాయి.. కొందరిని ఆసుపత్రులలో నుండి సర్దుబాటు చేస్తూ 23 మందిని కేటాయించామని ఆయన అన్నారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టిలో కూడా ఉంది.. కలెక్టర్కు కూడా నివేదిక సమర్పిస్తామని అన్నారు.

ఇన్ని ప్రశ్నలు వేస్తున్నా డాక్టర్ డిసిహెచ్ఎస్ షరీఫ్ కి పాత్రికేయులపై ఒక్కసారిగా కోపం వచ్చినట్లుంది..

అసలు పూర్తిస్థాయిలో మంత్రి కోరిన ప్రకారం నివేదిక ఇస్తాడా..? లేదా దుమ్మాలు చేసుకుంటూ వస్తు రోగుల పట్ల శాపంగా మారుతున్న వైద్యులను వెనకేసుకొస్తాడా..! అనేది అనుమానస్పదంగా ఉందని చెప్పక తప్పదు..?మంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తాడా.. యాక్షన్ తీసుకునే విధంగా రిపోర్ట్ ఇస్తాడా అనేది వేచి చూడాల్సిందే.!